ఆదిత్యుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బి.శ్యామ్‌సుందర్ కుటుంబసమేతంగా దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామివారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్యప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా-1 టౌన్ ఎస్ఐ బలివాడ గణేష్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బొరివంక సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా అవుతున్న గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్ శాఖ ఈ ఈ జి ప్రసాద్,కవిటి విద్యుత్ శాఖ ఏఈ నేతాజీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బొరివంక 33 కే వి విద్యుత్ లైన్ విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించే క్రమంలో ఆదివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ నిలిపివేయ బడునని తెలిపారు. కావున మాణిక్యపురం,బల్లిపుట్టుగ, కుసుంపురం, బొరివంక, ఇద్దివాని పాలెం,బి జి పుట్టుగ,బెజ్జి పుట్టుగ పంచాయితీ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుటుంబం ఓట్లన్నీ ఒకేచోట ఉంచాలి

రెండుచోట్ల ఉన్న ఓటర్లను గుర్తించి తొలగించాలి

తహసీల్దార్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-కొత్తూరు : ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే వరుసలో ఉంచాలని తహసీల్దార్ చక్రవర్తికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ తోట నంధకుమార్ శనివారం మెమోరాండం అందజేశారు. అలాకాకుండా భార్యాభర్తలు, ఇతర కుటుంబసభ్యులు వేరేచోట్ల ఓటర్ల జాబితాలో ఉండడం వల్ల ఓటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్ళి అత్తగారింటికి వెళ్ళిన ఆడపిల్లల పేర్లు రెండుచోట్ల జాబితాలో పేర్లు ఉండడం సరికాదు. ఇలాంటి ఓటర్లను తొలగించాలని తోట నందకుమార్ ఫిర్యాదు చేశారు. సచివాలయం సిబ్బందికి ఫిర్యాదు చేసినా సరిచెయ్యలేదు. ఇప్పటికైనా తమ అభ్యంతరాలను పరిశీలించి వివాదాలకు తావులేని విధంగా ఓటర్ల జాబితా తయారు చేయాలని కోరారు.

లోక్‌అదాలత్‌లో భారీగా కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట న్యాయస్థానాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం లో భారీగా కేసులు రాజీ మార్గంలో పరిష్క రించారు. సోంపేట, బారువ, కంచిలి, మందస పోలీస్‌స్టేషన్ల పరిధిలో వచ్చిన వందలాది కేసులను సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ అడిషనల్ మెజిస్ట్రేట్, జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎ.రాము, న్యాయవాదులు డి.ఉషారాణి, ఎకెవిబి ప్రసాద్ ఆధ్వర్యంలో 58 క్రిమినల్ కేసులు, 6 ఎక్సైజ్ కేసులు, రెండు మనోవర్తికేసులు, ఆరు సివిల్ దావాలు, ఆరు చెక్‌బౌన్స్ కేసులు, 243 పెట్టీ కేసులు, మరో రెండు ఇతర కేసులను పరిష్కరించారు.

సంతబొమ్మాళి విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు క్విజ్ పోటీల్లో బహుమతులు లభించాయి. ఇటీవల నిర్వహించిన క్విజ్‌పో పోటీలలో ప్రథమ ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నట్లు సంతబొమ్మాళి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు తెలిపారు. విద్యార్థులు ప్రతిభ కనబరచడంపట్ల ప్రధానోపాధ్యాయులతో పాటు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు.

పాలపోలమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి

- దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు... - ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పరిసర ప్రాంతాల ఇలవేల్పు దైవంగా కొలిచే పోలపాలమ్మ అమ్మవారి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఈ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి దేవాలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి అన్ని దిశలో భక్తుల రాకపోకలు సాగేలా చూడాలని కోరారు. ఇందుకు ప్రధాన రహదారి నుండి దేవాలయం వరకు రోడ్డు కన్సెక్టివిటీ పెంచేలా మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది చర్యలు చేపట్టాలని కోరారు. దేవాలయం వద్దకు చేరుకున్న సభాపతికి ఆలయ కమిటీ సభ్యు లు సాధర స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. నూతన కమిటీ ఏర్పడిన నాటినుండి, దేవాలయం అభివృద్ధి చెందిన విధానాన్ని వివరించిన సభాపతి, అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన విధి విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అమ్మవారి సింహద్వారం, దేవ తామూర్తుల విగ్రహాలను జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సి.ఎం. పర్యటన ఏర్పాట్లను జేసీ పరిశీలన

విశాలాంధ్ర-పలాస : పలాసలో 50 కోట్ల రూపాయలతో నిర్మించిన 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రంను ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటన ఏర్పాట్లపై శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పలాస ప్రాంతంలో పర్యటించి పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ వేదిక ప్రాంతమైన పలాస రైల్వే క్రీడామైదానం, అలాగే ఆసుపత్రి సమీపంలో ఉన్న హెలీప్యాడ్, కిడ్నీ ఆసుపత్రి పరిసరాలను, వాహనాల పార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు హాజరయ్యే ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, పలాస తహశీల్దార్ ఎల్.మధుసూధనరావుకు ఆదేశించారు. రోడ్ షో రహదారిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పలాసలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లకై కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్మార్ట్ స్కూల్ క్రీడామైదానం, రైల్వే ఇనిస్టిట్యూట్‌ల ప్రాంతాలను పరిశీలించారు. ఈయన వెంట ఆర్డీవో భరత్ నాయిక్, మున్సిపల్ ఎ.ఇ అవినాష్, రెవిన్యూల అధికారులు పైల వెంకటేశ్వరరావు, ఖగేశ్వరనాయుడు, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ గద్దె దిగాలి

- రాష్ట్రంలో ఎటు చూసినా టిడిపి అభివృద్దే కనిపిస్తోంది

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రంలో ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, చేసిన సంక్షేమమే కనిపిస్తుందని, నాలుగున్నర సంవత్సరాల పారిపాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధికి వెనుకబాటు వేసి, అవినీతికి ముందు బాటవేశారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్నారన్న విషయం తెలుసుకొని జిల్లా నలుమూలలనుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకొని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. నాడు జగన్‌రెడ్డి పాయాత్రలో మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి అవ్వాలనే పంతంతో రాజకీయాలు చేసి మోసం చేసి ఈ గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో విద్యార్థులకు, నిరుద్యోగులతో పాటు అందరికి తీవ్రమైన అన్యాయం చేశారని ఈ విషయాన్ని గట్టిగా గ్రామాలలో చెప్పి వైకాపా వ్యతిరేక ఓట్లును మనకు పడేలా చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, బోయిన సత్యశ్రీనివాస్, రాహుల్, బి. రంగ, నౌగాపు నాగరాజు, తంగుడు సునీల్, ధర్మాన నాగరాజు, శ్రీనివాస్, టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి మండలాలకు చెందిన టీడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తాళ్ళవలస పంచాయతీ ఎస్సీ యువత వైకాపా నుంచి తెదేపాలోకి చేరారు. పార్టీలోకి చేరిన ఎస్సీ యవకులకు పార్టీ జెండా కప్పి పార్టీలోకి అహ్వానించారు. బోకర రమేష్, వాడన శ్రీకాంత్, చితరికి దుర్గాప్రసాద్, బొకర శంకర్, ప్రసాద్, శివాజీ, మనోజ్, బాబురావు తదితరులు వైకాపా నుంచి టిడిపిలోకి చేశారు.

విందు భోజనం వికటించి మహిళ మృతి

వివాహ విందులో మరో 20 మందికి అస్వస్థత

విశాలాంధ్ర-మందస : వివాహ విందులో భోజనం వికటించి ఓ మహిళ మృతి చెందగా సుమారు 20 మంది అస్వస్థతకు గురయిన సంఘటన మందస మండలం నల్ల బొడ్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మందస మండలం నల్లబొడ్లూరు గ్రామంలో ఓ వివాహ వేడుక జరిగింది. మధ్యాహ్నం విందు భోజనాల అనంతరం మిగిలిన ఆహార పదార్థాలు, చికెన్, రైస్‌ను రాత్రి విందు భోజనాలకు ఉపయోగించారు. రాత్రి విందు భోజనంకు నల్లబొడ్లూరు, బేతాళపురం గ్రామస్తులు పలువురు హాజరయ్యారు. విందు భోజనం వికటించి సుమారు 20 మంది అస్వస్థతకు గురై హరిపురం మరియు కాశీబుగ్గ ఆసుపత్రిలలో చేరి చికిత్స పొందుతున్నారు. వీరిలో మందస మండలం బేతాళపురం గ్రామానికి చెందిన తెప్పల జానకమ్మ(35) తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందింది. మిగిలిన సుమారు 20మందిలో ఒకరిద్దరు తప్ప మిగతా వారందరూ కోలుకున్నట్లు సమాచారం. ఇదిలాఉండగా ఉత్సాహంగా జరుగుతున్న వివాహ వేడుకల్లో విషాదం చోటు చేసుకోవడంతో గ్రామస్తులు విలపిస్తున్నారు. పోలీసులు వివరాలను ఆరా తీస్తున్నారు.

జిల్లా సమగ్రాభ్రివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం

రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-టెక్కలి : శ్రీకాకుళం జిల్లా సమగ్రాభివృద్ధికి జగన్‌మోహన్ రెడ్డితో సాధ్య పడిందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి డివిజన్లలో నిర్మిస్తున్న మూలపేట పోర్ట్ పనులు కలెక్టర్ శ్రీకేశు లాఠకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్ట్ నిర్మాణ పనులు చురుగ్గా శరవేగంగా జరుగుతున్నాయని రానున్న జనవరి నెలాఖరు నాటికి జెట్టి పనులు పూర్తి అవుతాయని.. ట్రైల్ రన్ ప్రారంభం అవుతాయని మంత్రి స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా దిశ దశ మార్పుకు మూలపేట పోర్ట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో కొత్త గా యెనిమిది పోర్టులు నిర్మిస్తున్నామని అన్నారు. భారత దేశ సమగ్రభివృద్ధిలో పోర్ట్ ల నిర్మాణం కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో అనేక నగరాలు అభివృద్ధికి ఓడరేవులు ఎంతో పాత్ర పోసుస్తున్నాయని మంత్రి అన్నారు.

హిందువులపై దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని హిందూ మత ప్రచారకులు చంద్రశేఖర్ అన్నారు. శనివారం మరువాడ పంచాయతీ చొక్కరివానిపేటలో వేంచేసియున్న సత్యభామ రుక్మిణి సమేత శ్రీ కృష్ణ పరమాత్మ ఆలయం వద్ద మండల స్థాయి సమరసత ఫౌండేషన్ హిందువుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇతర మతస్థులు హిందువులపై దాడులు చేస్తున్నారని, ఇటువంటి దాడులను ఎదుర్కొనేందుకు హిందూ బంధువులందరూ సంఘటితంగా ముందుకు రావాలని కోరారు. అలాగే సంగీత కళాకారులకు ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో జ్ఞాన విలక్షణానంద స్వామి అల్ల తేజారవు, ఆలయం పీఠాధిపతి సి హెచ్ గణపతిరావు అధ్వర్యంలో ఎంపిటిసి సూరాడ రాజారావు, మాజీ ఎంపీటీసీ సూరాడ భీమారావు, హిందూ సాంప్రదాయక సంఘం ప్రతినిధులు అయ్యబాబు, శ్రీనివాసరావు, పెరుమాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజును ప్రశ్నించిన మూలపేట పోర్టు బాధితులు

- దమ్ము, ధైర్యం ఉంటే మూలపేటలో సమావేశం పెట్టాలంటూ సవాల్ విసిరిన నిర్వాసితులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... రాష్ట్ర పశు సంవర్ధక శాఖా మంత్రి సీదిరి అప్పలరాజును శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు బాదితులు నిలదీసారు. శనివారం పోర్టు నిర్మాణ ప్రగతిని పరిశీలించ దానికి మూలపేట వచ్చిన మంత్రి అప్పలరాజును అధికారపార్టీకి చెందిన పోర్టు నిర్వాసితులే అన్యాయం జరిగిందని ప్రశ్నించారు. నిర్వాసితులు పోర్టు గేట్‌వద్ద మంత్రికాన్వాయ్‌ని అడ్డుకోవడంతో, మంత్రి అప్పలరాజు వాహనం దిగి సర్దిచెప్పి అందరూ పోర్టు లోపలికి రావాలంటూ నిర్వాసితులను విడిచిపెట్టాలంటూ పోలీసులను ఆదేశించారు. దీంతో లోపలికి వెళ్లిన నిర్వాసితులు సముద్రంలోకి పోర్టు నిర్మాణ పనులు చూసేందుకు వెళుతున్న మంత్రి అప్పలరాజును అధికార పార్టీకి చెందిన జీరు రాంబాబు, శివదొర, దారపు అప్పలస్వామి, అప్పలరెడ్డి అధ్వర్యంలో నిర్వాసితులు అడ్డుకున్నారు. పోర్టుకు భూములు యిచ్చేముందు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని వారు ప్రశ్నించారు. కొంతమందికి ఇంతవరకు పిడిఎఫ్‌లు చెల్లించలేదని, జీడి మొక్కలకు పరి రం ఇవ్వలేదని ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. స్థానికులకు ఉపాధి కల్పించడం లేదని, ఇతరులకు నెలకు 18వేల జీతం ఇస్తున్నారని, అదే పని చేస్తున్న స్థానికులకు మాత్రం కేవలం 9వేల రుపాయిలు మాత్రమే యిస్తున్నారని నిలదీశారు. పోర్టు పరిశీలనకు వెళ్లి వచ్చి మాట్లాడుకుందామని మంత్రి అప్పలరాజు అనగా, దమ్ము, ధైర్యం ఉంటే మూలపేటలో ప్రజల సమక్షంలో సమావేశం పెట్టాలని మంత్రి అప్పలరాజుకు నిర్వాసితులు సవాల్ విసిరారు. సమస్యలు పరిష్కరించడానికే తాను వచ్చానని జిల్లా కలెక్టర్ కు తీసుకుని వచ్చానని. మంత్రి సర్దిచెప్పగా ఎన్నిసార్లు కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకువెళ్లినా పరిష్కరించలేదన్నారు. ఇంతవరకు సహనం వహించామని ఇంకా సమస్యలు పరిష్కారం చేయకుంటే దాడులు తప్పవని నిర్వాసితులు హెచ్చరించారు. సమస్యలు చర్చించుకునే పద్దతి ఇది కాదని, బహిరంగంగా మాట్లాడితే ఈ విషయాన్ని పత్రికలు రాద్దాంతం చేస్తావని మంత్రి నిర్వాసితులుకు హితబోధ చేశారు. అనంతరం సముద్రంలోకి వెళ్లి పోర్టు పనులు పరిశీలనకు వెళ్లారు. పరిశీలనను వెళ్లిన మంత్రి, కలెక్టర్ కొంత సమయం వరకు బయటకు రాకపోవడంతో నిర్వాసితులు అక్కడినుంచి వెళ్లిపోయారు. నిర్వాసితులు వెళ్లిపోయారని సమాచారం తెలిసిన తర్వాత సముద్రంలోకి పోర్టు పరిశీలన వెళ్లిన మంత్రి తిరిగివచ్చారు. ఆయన వెంట కలెక్టర్ శ్రీకేష్ బి లక్కర్, టెక్కలి సబ్ కలెక్టర్ సూరజ్ కమర్, వైకాపా టెక్కలి నియోకవర్గము ఇంచార్జి దువ్వాడ వాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పెడాడ తిలక్, జెడ్‌పిటిసి పాల వసంత రెడ్డి, వైకపా మండల పార్టి అధ్యక్షులు జీరు బాబురావు, తహశీల్దార్ జె చలమయ్య, సర్పంచ్‌లు పిలక బృందా రవికుమార్ రెడ్డి, బుడ్డ మోహన్ రెడ్డి, దుక్క భూషణ్ రెడ్డి, వై.నారాయణ, ఎంపిటిసి చింతల రాజులు, ఆర్ మౌళి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రిఫ్రెష్ ట్రెయినింగ్‌ను సీఈఓ వెంకట్రామన్ పరిశీలన

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతున్న పంచాయితీ కార్యదర్శుల రిఫ్రెష్ ట్రెనింగ్ కేంద్రాన్ని జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వెంకట్రామన్ శనివారం పరిశీలించారు ప్రతి ఉద్యోగికి. రిఫ్రెష్ ట్రెనింగు చాలా అవసరం అని సి.ఇ.ఓ వెంకట్ రామన్ అన్నారు. ఎంపిడిఓ పావని, కార్యాలయ సూప రెండేంట్ బి.వీఆర్ ప్రసాద్ గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు మాణిక్యపురం విద్యార్థి

విశాలాంధ్ర-కవిటి : ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నంద్యాల వేదికగా జరగబోయే అండర్14 యస్‌జిఎఫ్ త్రోబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన10వ తరగతి విద్యార్థి కిషోర్ బిసాయి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.సుమలత తెలియజేశారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థి కిషోర్ బిసాయికి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాఠశాల ఆవరణంలో అభినందించారు. వీరి విజయానికి కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మర్రిపాటి తోటారావు,రవి మహంతిలను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివ అష్టోత్తర శతనామావళి పూజ

విశాలాంధ్ర-జలుమూరు : మండలం లింగాలవలస గ్రామంలోని శ్రీవీరభద్రస్వామి ఆలయంలో శనివారం కార్తీక మాస బహుళ ద్వాదశి సందర్భంగా ఆలయ అర్చకులు పోకిరి శంకర్రావు, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శివ అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. ఈ శివ అష్టోత్తర శతనామావళి పూజలో గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

లోక్ అథాలత్‌లో కేసులు రాజీ

విశాలాంధ్ర-పలాస : కేసుల రాజీకి లోక్ అథాలత్ చక్కనైన వేదికని, దీనిని కక్షిదారులు ఉపయోగించుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి చక్రవర్తి మల్లా అన్నారు. శనివారం సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు పలాస సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అథాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ కుదిరిన కేసులు లోక్ అథాలత్‌లో రాజీ చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనివలన కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. చిన్ని చిన్ని తగాదాలతో పంతాలకు పోయి కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరగడం సరికాదని, రాజీ పడదగిన కేసులు పరిష్కరించుకునేందుకే ఉన్నత న్యాయస్థానాలు లోక్ అథాలత్‌ను నిర్వహించేందుకు ఆదేశించారని అన్నారు. శనివారం నిర్వహించిన లోక్ అథాలత్‌లో 275 కేసులు పరిష్కరించామని, అందులో చెక్ బౌన్స్‌కు సంబంధించి 28 లక్షల 24వేల 325 రూపాయలు రికవరీ చేయడం జరిగిందని, ఐపిసి అడ్మిషన్ కేసుల్లో 64,780, డ్రాంక్ అండ్ డ్రై కేసులో 17,800, పేకాట కేసుల్లో 2380 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బార్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.విశ్వేశ్వరరావు, పిండి వెంకటరావు, సంయుక్త కార్యదర్శి అనిల్‌రాజు, కోశాధికారి రవికుమార్, న్యాయవాదులు బెండి కాళిదాస్, ప్రభాకర్, ఎస్.వెంకటరమణ, అంది రామక్రిష్ణ, లక్ష్మీ, సూపరింటెండెంట్ పాణిగ్రాహి, సిబ్బంది గోవింద, సంజీవరావులు పాల్గొన్నారు.

సి.ఎం. పర్యటనను విజయవంతం చేయాలి

పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర-పలాస : పలాస ప్రాంతంలో ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పలు ప్రారంభోత్సవాలకు హాజరవుతున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు కోరారు. శనివారం పార్టీ నాయకులతో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పద్మనాభపురం వద్ద 2019 ఏప్రిల్‌లో 50 కోట్ల రూపాయలతో 200 పడకల ఆసుపత్రి మరియు కిడ్నీ పరిశోధన కేంద్రం నిర్మించేందుకు భూమిపూజ చేశారని, తిరిగి ఆయన చేతులమీదుగానే ప్రారంభోత్సవం జరుపుకోవడం మున్సిపాలిటీకి ఒక వరమని అన్నారు. ఆయన పర్యటనకు బ్రహ్మరథం పట్టేందుకు కార్యకర్తలు సమాయత్తమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీడి ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మల్లా సురేష్, పారిశ్రామికవాడ సంఘం అధ్యక్షులు మల్లా రామేశ్వరం, యాళ్ల సంతోష్‌లు పాల్గొన్నారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం సంతబొమ్మాళి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందించబోయే పథకాలును బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబానికి ప్రమాణపత్రాన్ని సంతబొమ్మాళి పంచాయతీ అధ్యక్షులు చల్ల జగ్గారావు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు అందజేసారు. తెదేపా, జనసేన పార్టీ పొత్తులో భాగంగా, మహిళలకు మహాశక్తి, రైతులకు అన్నదాత, నిరుద్యోగులకు యువగళంతో పాటు పలు పథకాలకు అర్హతను అనుసరించి అందించడం జరుగుతుందని జగ్గారావు అన్నారు. ప్రజల వద్దకే పాలన వచ్చే విధంగా స్వయంగా వారితోనే సంప్రదించే విధంగా వారి ఫోను నెంబరుతో ఈ పథకాలను రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, తెదేపా నాయకులు పప్పు కృష్ణారావు, అల్లు రమేష్,తంగి భాస్కర్, దాచెట్టి కృష్ణ తదిరిదులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్చార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో రణస్థలం పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కె.లక్ష్మీ, కె.జోగినాయుడు, ఎ.జగదీష్‌నాయుడు, వై.సూర్యనారాయణ, ఎం. గణేష్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఆమదాలవలస : పురపాలక సంఘ నాలుగవ వార్డు పరిధిలోని కసిం వలస గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని జనసేన ఆధ్వర్యంలో శనివారం నిర్వహించా రు. జేమ్స్ ఆసుపత్రి వైద్య బృందం సౌజన్యం తో రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు పంపిణీ చేశారు. సుమారు రెండు వందల మంది వైద్య శిబిరంలో పాల్గొ ని క్యాన్సర్, కిడ్నీ, గుండె, కీళ్ళ సమస్యలు తో పాటు వివిధ రకాల వ్యాధులను పరీక్షలు చేసి మందులు అందించారు. కంటి పరీక్షలు నిర్వహించి క్యాటరేట్ ఆపరేషన్ నిమిత్తం జేమ్స్ ఆసుపత్రికి సూచించారు. ఎక్కువగా షుగర్, బిపి, తదితర వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాత్రుని పాపారావు, బి రాంబాబు, తుంగాన తవిటి నాయుడు, రామచంద్ర రావు, రామారావు లతో పాటు జేమ్స్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఇబ్బందులు పట్టవా...

- రెండేళ్లుగా సభకురాని అధికారులపై చేరిలేవి

- మండల సమావేశంలో నిలదీసిన సభ్యులు

విశాలాంధ్ర-ఆమదాలవలస : పాఠశాలలకు నాడు నేడు ద్వారా పనులు చేపట్టినప్పటికీ కనీస మౌలిక వసతులు అయిన తాగునీరు, టాయిలెట్లు ఏర్పాట్లలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు నిలదీశారు. శనివారం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన మండల కార్యాలయంలో జరిగిన సర్వసభ్య విద్యార్థులు ఎదుర్కొంటు సమస్యలపై నిలదీశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అవసరమైన వాటిని ఏర్పాటుచేసిన పనులు పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తు న్నారని సభ్యులు ధ్వజమెత్తారు. కొన్నిచోట్ల టాయిలెట్లు పూర్తయ్యాయని వాటి తలుపులు తయారు చేయడంలో ఆలస్యం జరుగుతుందని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ సమాధా నం ఇచ్చారు. రెండేళ్లుగా ఏఒక్క సమావేశానికి కొంతమంది అధికారులు రావడంలేదని వారిపై ఏ చర్యలు తీసుకున్నారు వివరించాలని కొర్లకోట ఎంపీటీసీ భాస్కరరావు నిలదీశారు. ఇరిగేషన్ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని సభ్యులు అడిగారు. అలాగే గ్రామస్థాయిలో ఐసిడిఎస్, తాగునీటి సరఫరా కమిటీలు వేస్తున్నారని కనీసం సర్పంచులను గౌరవించడం లేదని సర్పంచుల సంఘం అధ్యక్షులు బొడ్డేపల్లి గౌరీపతిరావు, నూకరాజులు ఆవేదన చెందారు. సర్పంచులకు కనీస గౌరవం ఈ ప్రభుత్వంలో లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణపై వ్యవసాయ అధికారులు ఇచ్చిన సూచనలు రైతులకు అందుబాటులో లేవని ఎంపీటీసీలు ప్రశ్నించారు. అన్ని నాణ్యత పరిమాణాలతో ధాన్యం సేకరించేటప్పుడు మిల్లర్లు ఎందుకు అడ్డుపెడుతున్నారని ప్రశ్నించారు. స్థానికంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆ ప్రాంతంలోని మిల్లర్లకే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి సభ్యులు గోవిందరావు తెలిపారు. దన్నానపేటలో తాగునీటి ఇబ్బందులను ఎందుకు పరిష్కరించడం లేదని ఎంపీటీసీ సూర్యం నిలదీశారు. జిల్లా పరిషత్ ప్రత్యేక నిధులతో తాగునీటి సౌక ర్యం కల్పిస్తామని ఎంపీపీ, జడ్పిటిసిలు వివ రించారు. వ్యవసాయ పరికరాలు అందించ డంలో ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో వ్యవ హరిస్తుందని సభ్యులు అడుగ ప్రభుత్వ నిబంధనలు మేరకు ఒక్కో సచివాలయానికి 25 లక్షలు విలువచేసే పరికరాలు ఉన్నాయ ని అవసరమైన రైతులు వాటిని వినియో గించుకోవచ్చని జడ్పిటిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు కొన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రా ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించు కొని శ్రీకాకుళం ఆశ్రా ప్రతినిధులు శనివారం ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా హాజరైన వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ సీనియర్ న్యాయవాది కె.ఇందిరాప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారులు ఎదురుకుంటున్న సమస్యలు అయిన లోపభూయిష్టమైన వారెంటీ సేవలు, ప్రమాదకరమైన ఉత్పత్తులు, కల్తీ వస్తువులు, నకిలీ వస్తువుల విక్రయం, తప్పుతోవ పట్టించే ప్రకటనలు, నిర్దేశిత ప్రమాణం పాటించక పోవడం, నిర్థిష్ట ధర కంటే ఎక్కువ వసూలు, కృత్తిమ డిమాండ్, కొరత సృష్టించడం అనే అంశాలు పై అవగాహన కల్పించారు. ఆశ్రా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంజి ఏజ్రా వినియోగదారులు హక్కులు భాద్యతలు, వివాదాల పరిష్కార విధానం గురుంచి వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు, మాజీ గవర్నర్ కూన వెంకట రమణ మూర్తి సంతు, ప్రసాదు ఆశ్రా ప్రతినిధులు, లఖినాన. రవికుమార్, కట్టా. పార్ధసారధి. క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పొలంబడితో రైతులకు పంట సాగుపై అవగాహన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పొలంబడి కార్యక్రమం ద్వారా రైతును శాస్త్రవేత్తగా తీర్చిదిద్దడమే కాకుండా, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఎలా సాధించాలో రైతులకు అవగాహన కల్పించామని టెక్కలి ఏడీఏ బి.వి. తిరుమలరావు అన్నారు. శుక్రవారం మండలం వాంగ్రాడ రైతు భరోసా కేంద్రం పరిదిలో డాక్టర్ వైయస్ఆర్ పొలంబడి క్షేత్రదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 14 వారాలు పాటు నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో విత్తనము నుంచి ధాన్యం కొనుగోలు వరకు జరిగే పద్ధతులను క్లుప్తంగా వివరించారు. అనంతరం అభ్యున్నత రైతులకు స్థానిక మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో విఏఏ ఎ.సత్యరాజ్‌కుమార్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, వ్యవసాయ మండల చైర్మన్, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

లోక్‌ఆదాలత్‌లో 513 కేసులు పరిష్కరించాం

- జూనియర్ సివిల్‌జడ్జి హరిప్రియ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్‌ఆదాలత్ ద్వారా 513 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించామని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు సి. హరిప్రియ తెలిపారు. బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కేసు 1, సివిల్‌దావా 1, 20 క్రిమినల్ కేసులు, 63 క్రిమినల్ కేసులు అపరాద రుసుం ద్వారా, 428 పెట్టి కేసులులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించామని, లోక్‌ఆదాలత్‌లో రాజీ పడిన నగదు సుమారు రూ. 60వేలు, అలాగే ఆపరాద రుసుము సుమారు రూ. 2లక్షలు వసూళ్ల చేయటం జరిగిందని అమె తెలిపారు. లోక్‌అదాలత్ బెంచ్ మెంబర్లుగా సీనియర్ న్యాయవాధులు వై. వెంకటరావు, టి.సత్యనారాయణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధులు నరసింహామూర్తి, వి.అప్పలనాయుడు, ఏజీపి ఎస్. తిరుపతి, ఏపీపీ డి. హరిప్రియ, న్యాయవాధులు పి.అర్జునరావు, పల్లి వాసుదేవరావు, పూజారి వాసుదేవరావు, సీహెచ్. వెంకటరావు, బి. జీవన్, కె.వెంకటేశ్వరరావు, బి.భీమారావు, ఎల్.శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి.ఎఫ్. మినిమం పెన్షన్ రూ.7,500లు, డి.ఏ, ఇవ్వాలని, హైయ్యర్ పెన్షన్ సుప్రీం కోర్ట్ తీర్పు అమలుచేయాలని, ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం కె.శంకరరావు (సుమన్) అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.అప్పారావు, ఎస్.ఎస్.ఆర్.శర్మ మాట్లాడుతూ పి.ఎఫ్. మినిమం పెన్షన్ రూ.7,500/-లు, డి.ఏ. 04-11-2022న సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఆదేశానుసారం హయ్యర్ పెన్షన్ అమలుచేయాలని కోరారు. దేశవ్యాప్తం గా పెన్షంపై సమైక్యంగా పోరాడాపోరాడలని, జిల్లాలో ఇతర సమస్యలను త్వరలో పరిష్కారం కు ప్రయత్నిస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్షులు సుమన్, కార్యదర్శి గణేష్, పెంటయ్య, ప్రతప్.ప్రసాద్ సంజీవిలు మాట్లాడుతూ సి.ఎల్. గ్రాడ్యూటి, సెటిల్మెంట్లు తదితర వాటిని పరిష్కేరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, చిన్నారావు, సంజివి, జె.ఎస్. రాజుప్రసాద్, సత్యం, స్వామి, సుబ్బారావు, రుషి, శాస్త్రి, నాయుడు, మల్లేశు, 60 మంది పాల్గొన్నారు.

సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె బాట...

విశాలాంధ్ర-హిరమండలం : గత మూడు నెలలకు పైగా జీతాలు లేని కారణంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జిల్లా సంఘాలు పిలుపు మేరకు ఈనెల 11వ తేదీ నుండి సామూహిక సమ్మెలో పాల్గొనేందుకు సమ్మె నోటీసును హిరమండలం మండల విద్యాశాఖ అధికారి తూలుగు షణ్ముఖరావుకి శనివారం ఉదయం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె నోటీసును అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రతీ నెల జీతాలు అందక పొతే జీవనం ఎలా సాగించగలమని ఇంటి అద్దె, విద్యుత్ బిల్లు పోన్ బిల్లు, నిత్యావసర సరుకులు మిగతా ఖర్చులుఎలా రోజులు గడుస్తాయి సమ్మె వలన ప్రభుత్వం కళ్ళు తెరచి మా ఇబ్బందులు దృష్టిలో పెట్టు కొని మాకు అందాలసిన జీతభత్యాలు అందజేస్తారని కోరుకుంటున్నారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిఆర్ఎంటి టీ ధనుంజయరావు, భగీరథపురం సిఆర్ఎంటి బి గోవిందరావు, ఎం ఆర్ సి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ జి పద్మ, అకౌంటెంట్ ఎల్ బాబురావు, అటెండర్ జి భాస్కర్, ఐ ఈ ఆర్ పి సాదు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధి మనందరి బాధ్యత : ఏపీఎం

విశాలాంధ్ర-సోంపేట : సమాజంలో లింగ వివక్షకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక వెలుగు ఏపిఎ బి.వి.రమణమ్మ పేర్కొన్నారు. జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా శనివారం ఇక్కడ నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పురుషులతోపాటు మహిళల ఎదుగుదలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టాల ద్వారా సంక్రమించిన ప్రతి హక్కును మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాపరంగా ఉద్యోగాల పరంగా, రాజకీయపరంగా మహిళల ఎదుగుదలకు ఎవరు అడ్డంకులు సృష్టించినా అటువంటి వారిని చట్టం క్షమించదని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదిగినప్పుడే మహాత్ములు కలలు గన్న సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని అన్నారు.

గణితంలో పట్టు సాధిస్తేనే విద్యార్థులకు మంచి భవిష్యత్...

- మండల విద్యాశాఖ అధికారి తూలుగు షణ్ముఖరావు

విశాలాంధ్ర-హిరమండలం : గణితం పట్ల ప్రతి విద్యార్థి విధిగా పట్టు సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని హిరమండలం మండల రెండవ విద్యాశాఖ అధికారి తూలుగు షణ్ముఖరావు అన్నారు. శనివారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన మండల స్థాయి గణిత క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు గణితం ముఖ ద్వారం లాంటిదని ఆయన పేర్కొన్నారు. సైన్సు తెలుగు సోషల్ మరియు ఇతర శాస్త్రాల్లోనూ గణితంతో కూడిన అంశాలు విధిగా ఉంటాయని ఆయన అన్నారు. గణితంపై పట్టు ఉంటే మనిషి నిజ జీవితంలో కూడా ఒక పద్ధతి ప్రకారం జీవించాలంటే లెక్కలు అనుసరించక తప్పదని ఆయన హితువు పలికారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్ టి కేశవరావు మరియు గణిత ఉపాధ్యాయులు జీ ప్రసాద్‌రావు బొడ్డేపల్లి చక్రపాణి ఎం వేనమ్మ,,కె రాజారావు, డైట్ ఉపాధ్యాయులు జీవి రమణ బి జగన్నాథరావు, ఎస్ మురళీధర్ సిహెచ్ రమణ, మరికొందరు గణిత ఉపాధ్యాయులతో పాటు సిఆర్ఎంటిలు టీ ధనుంజయరావు, బి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

బిసీలకు కీలకపదవులు కట్టబెట్టిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే...

- రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రంలో బీసీ కులాలకు అధిక శాతం క్యాబినెట్‌లోను నామినేటెడ్ పదవుల కల్పనలో అధిక ప్రాధన్యాత ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్. జగన్మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లుతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఇటీవల జగన్మోహన్‌రెడ్డి బీసీలకు మోసం చేశారని మాట్లాడుతున్నారని అయన గతం మర్చిపోయి వాస్తవాలు పక్కనపెట్టి టిడిపిలో మనుగడ కోసం జాతీయ అధ్యక్ష, కార్యదర్శుల మన్నన్నలు పొందేందుకే అవాస్తవాలు మాట్లాడు తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో బీసీలో ఎన్నికులాలు ఉన్నాయన్నది తెలిసిందని, గత ప్రభుత్వాల పాలనలో బీసీ కులాలు ఓటర్లుగానే మిగిలిపోయారని, వారి ఓట్లుతో గద్దెనెక్కి వారిపైనే అధికారం చెలాయించారని, గ్రామ వార్డు నుంచి క్యాబినెట్‌వరకు 80శాతం బీసీలకే పదవులు ఇచ్చాన ఘనత అలాగే మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, మంత్రివర్గంలో 25 మంది మంత్రులు ఉంటేఅందులో 18 మంది బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనారీటలవారే మంత్రులుగా ఉన్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు క్యాబినెట్‌లో కార్పోరేట్ సంస్థలు, వ్యాపార సంస్థల యజమానులు అయినటువంటి నారాయణ లాంటివారికే మంత్రి పదవులు కట్టబెట్టారని, బీసీ నినాదం చేసే హక్కు టిడిపికి లేదని నేడు బిసీ సాధికార బస్సుయాత్ర ఎంతగానో విజయవంతం అయిందన్నారు. టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన నీవు నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్ని గ్రామాల్లో తిరిగి ప్రజల పక్కన ఉన్నావో గుండెమీద చేయవేసుకొని చెప్పగలవా అని సవాలు విసరారు. నినియోజకవర్గంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ కులాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఏమిటని గ్రామాలలో పర్యటించి తెలుసుకున్నావాఅని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రమంత్రిగా ఉండి అప్పుడు జిల్లాకు ఎన్ని విద్యా సంస్థలు తీసుకువచ్చావని ఆయన ప్రశ్నించారు. వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేసేందుకు పరిపాలన రాజధాని విశాఖపట్నంకు తీసుకువస్తే నీవు ఎందుకు వ్యతిరేకిస్తున్నావని, ఇవన్ని ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వర రావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగకార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైకాపా నాయకులు పేడాడ వెంకటరావు, నేతింటి సింహాచలం, సింగుపురం వినోద్, మెండ తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన పెంచుకోవాలని స్థానిక మండల పరిషత్ అబివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలో గల హరిశ్చంద్రపురం, మాసాహెబ్‌పేట పంచాయతీలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందని, వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడంవల్ల లబ్ధి చేకూరడంలేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిన సందర్భంగా ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్‌ను అందజేశారు. అంతకుముందు కేంద్రపథకాలను వివరించే 2024 సంక్షేమ క్యాలండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురువెళ్ళి కేశవరావు, ఎంపీటీసీలు పూజారి సత్యం, బగాది దివాకర్, కొత్తమ్మతల్లి ఫార్మర్ ప్రొడ్యూషర్ కంపెనీ లిమిటెడ్ సీఈవో పూజారి సత్యప్రియ, బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, ఉప్పాడ నర్సింగరావు, ఉప్పాడ శ్యామలరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పనిచేయడం దేశ సేవగా భావిస్తాను

ప్రముఖ వైద్యులు దువ్వాడ జీవితేశ్వరరావు

విశాలాంధ్ర-పలాస : కాంగ్రెస్ పార్టీలో పని చేయడం దేశ సేవగా తాను భావిస్తానని కాశీబుగ్గకు చెందిన ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. శనివారం పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి ఆంధ్రరత్న భవనంలో జరిగిన సోనియా జన్మదిన వేడుకల్లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవితేశ్వరరావు మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీ అంటే ఎక్కువ మక్కువ చూపించే వాడినని, పరోక్ష రాజకీయాల్లో పార్టీ విదేయుడుగా అనేక సందర్భాల్లో సహాయ సహకారాలు అందించేవాడనని, ఇప్పుడు అధికారికంగా పార్టీలో చేరుతున్నానని స్పష్టం చేశారు. ఆయనతో పాటు పలాసకు చెందిన విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు బమ్మిడి రాజారావు, బమ్మిడి నాగేశ్వరరావు, పాతపట్నం నియోజక వర్గానికి చెందిన వైసీపీ క్రియాశీలక నాయకులు కొప్పురోతు వెంకటరావు, జిల్లా డిసిసి అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీకాకుళం జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను తాము నిండు మనస్సుతో ఆహ్వానిస్తున్నామని, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారని పేర్కొన్నారు. చైతన్యానికి నెలవైన జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో మరింత చురుకుగా పని చేయడం మంచి పరిణామమని, పార్టీలో పని చేసే వారికి అధిష్టానం తగిన గుర్తింపునిస్తుందని, ఈ దిశగా ప్రయత్నం చేయాలని ఆయన కోరినట్లు జీవితేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ్మూర్తిలు పాల్గొన్నట్లు తెలిపారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అరసవల్లి : ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యులు సోనియాగాంధీ జన్మదినం వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పిసిసి ఉపాధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి కేకును కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండుసార్లు ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ ప్రధాన మంత్రి పదవి కూడా త్యాగం చేసి, అత్యంత మేధావి అయిన మన్మోహన్ సింగ్‌కి అలాగే ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అందరికీ ఉన్నతమైన పదవుల్లో ఉంచిన గొప్ప త్యాగదనురాలు అన్నారు. రాజీవ్ గాంధీ మరణం అనంతరం పార్టీ పగ్గాలను చేపట్టి దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి కృషికి, పార్టీని దేశంలో ముందుకు నడిపించిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు ఒక సంవత్సరం కాలంపాటు తన పదవిని దిగ్విజయంగా చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తూ మళ్లీ పార్టీని రాష్ట్రంలో పూర్వ వైభవానికి కృషి చేస్తున్నందుకు ఆయనకు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శిలు సనపల అన్నాజీరావు, పైడి నాగభూషణరావు, అంబటి కృష్ణారావు, మంత్రి నరసింహమూర్తి,రెల్ల సురేష్, కెవిఎల్ఎస్ ఈశ్వరి డా. కవిటి గోపాలకృష్ణ, తెంబూరు మధుసూదన్ రావు, బస్వా షణ్ముఖరావు, కొత్తకోట సింహాద్రినాయుడు, డి.గోవింద మల్లిబాబు, బొచ్చా వెంకటరమణ, కూరాకుల వెంకటరావు, లఖినేన సాయిరాం, లఖినేన సునీల్, అంబటి దాలి నాయుడు, రొక్కం సూర్యకుమారి, రమేష్ కుమార్,ఆబోతుల వెంకట్ నాయుడు, మామిడి సత్యనారాయణ, ఆబోతుల రాము, ముద్దాడ లక్షణ మొదలగువారు పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీపై పనులు నిలుపుదల చేయండి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : జలకలింగుపురం గ్రామానికి అనుకుని ఉన్న ఇంజాద్రి కొండపై ఏర్పాటు కానున్న గ్రానైట్ క్వారీ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ గ్రామస్తులు ముక్తకంఠంతో జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మర్రిపాడు-సి పంచాయితీ పరిధిలో గల జలకలింగుపురం గ్రామం సమీపము నందు పద్ద రెవెన్యూ గ్రూపులో ఉన్నట్టి కొండపై నిర్వహించనున్న గ్రానైట్ క్వారీని నిలుపుదల చేయాలని కోరుతూ జలకలింగుపురం గ్రామస్తులు శనివారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు పాతపట్నం జనసేనపార్టీ సమన్వయకర్త గేదెల చైతన్య ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. వర్షాధారమైన మా భూములకు, నీటిలభ్యత కరువైన సందర్భలలో వర్షాలు కురవాలని ఈ కొండపై కొలువై ఉన్న ఇంజాద్రీ అమ్మవారుకి ప్రత్యేక పూజలు సైతం నిర్వహిస్తుంటామని ఈ సందర్భంగా వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల, పరిసర ప్రాంత గ్రామస్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాలనిగ్రైనెట్ నిర్మాణం పనులు నిలుపుదల జరిగేలా ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు అధికారులకు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఈ సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్ళినున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో మర్రిపాడు సి సర్పంచ్ అనురాధగణపతిరావు, మండల జనసేనపార్టీ నాయకులు దుక్క బాలరాజు, గ్రామస్తులు, యువకులు,రైతులు తదితరులున్నారు.

అవినీతి కాంగ్రెస్ నేత ఇంట్లో 200 కోట్లు పైబడి నోట్ల కట్టలు

- ప్రజల నుండి దోచుకున్న అవినీతి సొమ్మును వెలికి తీయడానికి మోదీ గ్యారెంటీ
- శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో భాజపానేతల ప్లే కార్డులతో నిరసనలు...

విశాలాంధ్ర-అరసవల్లి : అవినీతి కాంగ్రెస్ నాయకుడు ధీరజ్ సాహు(ఎంపి) ఇంట్లో 200 కోట్లు పైబడి నోట్లు కట్టలు గుట్టలు గుట్టలుగా ఆదాయపు పన్ను శాఖకు పట్టుబడ్డ వైనం దేశ వ్యాప్తంగా సంచలనం అయ్యింది. దీంతో భాజపా శ్రేణులు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అవినీతి నాయకులకు వ్యతిరేకంగా నిరసనలు ధర్నాలు, చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ శాఖ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలోని ఏడు రోడ్ల కూడలి లో పెద్ద ఎత్తున నిరసనలు చేసి ధర్నా నిర్వహించారు. ప్రజల నుండి దోపిడీ చేసిన డబ్బును అవినీతి కాంగ్రెస్ నాయకులు ప్రతీ పైసా తిరిగి ప్రజలకు ఇచ్చే గ్యారెంటీ మోదీ ఇచ్చారని, ఇప్పుడు దేశంలో అమలు అవుతోంది అని జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ కు చెందిన ఒక్క కాంగ్రెస్ ఎంపి వద్దనే 200 కోట్లు పై బడి అవినీతి సొమ్ము ఉందంటే, మిగిలిన కాంగ్రెస్ ఎంపీల వద్ద ఎంత వుందో అని శ్రీకాకుళం అసెంబ్లీ కన్వీనర్ పైడి వేణు గోపాలం వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ దుకాణంలో ఇంకా ఎంతమంది అవినీతి పరులు ఉన్నారో అందరినీ ఒక్కొక్కరిని వెలికి తీయడం జరుగుతుంది దీనికి మోదీ నే గ్యారెంటీ అని బిర్లంగి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జీ, శవ్వాన ఉమామహేశ్వరి, రాష్ట్ర ఈ లైబ్రరీ ప్రముఖ్ చల్లా వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సాధు కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్. దుర్గారావు గాంధీ, జిల్లా కార్యదర్శి సంపతి రావు శ్రీకృష్ణ దేవరాయలు, రాష్ట్ర డాక్యుమెంటేషన్ కో - ప్రముఖ్ శవ్వాన వెంకటేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్ లు పేడాడ సూరపునాయుడు, గొద్దు భాగ్యలక్ష్మి, కో - కన్వీనర్ నదుపూరు లక్ష్మీ నారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరాడ అప్పలరాజు సీనియర్ నేతలు సురేష్ సింగ్, వరద రాజు పురోహిత్, మండల అధ్యక్షులు ఆరంగి తిరుపతిరావు, పూజారి చల్లయ్య, సోమేషన్, రాజేంద్ర, మదన్, గోపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయం కోసం ప్రతి విద్యార్థి శ్రమించాలి : ఆర్‌డిఓ

విశాలాంధ్ర-సోంపేట : విద్యార్థులు ఇటు విద్యారంగంలో గాని, అటు క్రీడారంగంలోని కఠిన శ్రమ ద్వారా విజయం సాధించాలని పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు నిర్వహిస్తున్న క్విజ్ పోటీలను ఆర్‌డిఓ నాయక్ శనివారం ప్రారంభించి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రస్తుత పోటీ పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఉన్నతమైన ప్రతిభ సాధించేందుకు పట్టుదలగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు జోరాడు, కృష్ణంరాజు, దామోదరం, రమణ, వేణుగోపాల్, పలువురు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన : రోటరీ సేవలకు సర్వత్రా హర్షం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రోటరీ భవనంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సోంపేటతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వందలాది మంది రోగులు హాజరై కంటి పరీక్షలను చేయించుకున్నారు. హాజరైన రోగులకు అవసరాన్ని బట్టి వేలాది రూపాయల విలువైన మందులను, అలాగే వేలాది రూపాయల విలువైన వందలాది మందికి ఉచితంగా కళ్లాద్దాలను, అలాగే పెద్దసంఖ్యలో అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలకు ఉచితంగా రిఫర్ చేశారు. ఆరోగ్యవరం ఆసుపత్రి వైద్య బృందంలో డాక్టర్ గ్రేసీ, డాక్టర్ రామారావు, డాక్టర్ సౌజన్య, అలాగే కంటి వైద్య నిపుణులు ఎం.లక్ష్మణరావు తదితరులతో పాటు ఆసుపత్రి సిబ్బంది హాజరై రోగులకు అన్ని విధాలా సేవలందించారు. మెగా వైద్య శిబిరంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరిని ఓపికగా పరిశీలించి చక్కనైన సదుపాయాలు కల్పించడంతో రోగులతో పాటు ప్రతిఒక్కరు హర్షం వ్యక్తంచేస్తూ సోంపేట రోటరీక్లబ్‌ను ప్రశంసించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి పి.వి.కృష్ణారావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, రవికుమార్‌లతో పాటు అనేక మంది రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసులకు సహకరించాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : సుదీర్ఘ ప్రాంతాల నుంచి పర్యాటకులు సముద్రం (పిక్నిక్) కోసం వస్తుంటారని, అయితే సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని వజ్రపు కొత్తూరు ఎస్.ఐ మధుసూధనరావు అన్నారు. శనివారం అక్కుపల్లి శివసాగర్ బీచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర స్నానం కోసం వెళ్లినప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. పిక్నిక్‌ల సందర్భంగా ఆనందంగా గడిపేందుకు కుటుంబాలతో సముద్ర తీరాలకు చేరుకున్న వారు సముద్ర స్నానాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువకులు మద్యం సేవించి సముద్రం లోపలకు వెళ్లకూడదని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బంగారం చైన్ అపహరించిన మహిళపై కేసు నమోదు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : నందిగాం మండలం ఆర్‌జే బొడ్డపాడు గ్రామానికి చెందిన మురపాల చిరంజీవులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ షేక్‌మహమ్మద్ అలీ తెలిపారు. వివరాల్లోకి వెళిత చిరంజీవి శుక్రవారం ఉదయం తన గ్రామంనుంచి ద్విచక్రవాహనంపై తన మేనకోడలు స్వగ్రామంమైన కోటబొమ్మాళి మండలం దుప్పిలపాడుకు వస్తుండగా జాతీయరహదారి గుంజిలోవ జంక్షన్ వద్ద గుర్తుతెలియని మహిళ తనను లిఫ్ట్ అడుగగా అమెను వాహనంపై ఎక్కించుకొని కస్తూరిపాడు జంక్షన్ వద్దకు చేరేసరికి ఆ మహిళ బండి ఆపమని బండిదిగుతూ తన మెడలో ఉన్న తులంనర బంగారు చైన్‌ను (సుమారు రూ. 2.50లక్షలు విలువ కలిగిన) తెంపుకొని రోడ్డు పక్కన ఉన్న తుప్పల్లోకి పారిపోయిందని తను బండి ఆపి తుప్పల్లో వెతికినా అవిడ కనిపించలేదని , అక్కడ నుంచి దుప్పిలపాడు గ్రామానికి వెళ్ళి బంధువులకు, పెద్దలకు విషయం తెలియజేశామని పిర్యాదులో పేర్కొన్నారు.

దంత డిజిటల్ లైబ్రరీ అభివృద్ధికి రూ. 50వేలు విరాళం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలోగల దంత గ్రామ డిజిటల్ లైబ్రరీ అభివృద్ధికోసం శ్రీకాకుళంకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ శనివారం రూ.50వేలు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని దానేటి శ్రీధర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా స్థానిక సర్పంచ్ గొండు చాందని మురళిలకు అందించారు. దీంతో దంత గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు డాక్టర్ దానేటి శ్రీధర్‌ను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దంత గ్రామస్థులు, యువకులు ఉన్నారు.

టీడీపీ విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-మందస : 2014 అసెంబ్లీ ఎన్నికల లో టీడీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్ఎల్‌ఏ గౌతు శివాజీ పిలుపునిచ్చారు. శనివారం మండలం బహాడపల్లి గ్రామంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటి నుంచి పార్టీ అమలు చేసే పథకాలపై ప్రజల కు అవగాహనా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజక వర్గం ఇంచార్జీ శ్రీమతి గౌతు శిరీషతో పాటు మండల నాయకులు, బాహడపల్లి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైజ్ఞానికంగా ముందడుగు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : కృత్రిమ గర్భ ధారణ అనేది ఓ వినూత్న సైన్స్ మేధా వికాస ప్రక్రియ అని కళాశాల జంతు శాస్త్ర ఉపన్యాసకులు ఉమామహేశ్వరి అన్నారు. గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో జీవశాస్త్రంల విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇంటర్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఇన్‌వెర్ట్ ఫెర్టిలేషన్ అనే అంశంపై సమగ్రంగా, సజీవ ఉదాహరణ లతో, దృశ్య శ్రవణ పరికరాలతో ఎంతో సమగ్రంగా వివరించారు. కృత్రిమ గర్భ ధారణ అవసరం, చికిత్య వివరం,వివిధ రకాల పద్ధతులు వంటి అంశాలను సరళంగా చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాసరావు ఆమెను సత్కరించారు. ఈకార్యక్రమంలో కె.వి. వి.సత్యన్నారాయణ, ఐక్యూఏసీ డా. మార్తాండకృష్ణ, ధన్వంతరీ, తనూజ, మానేజ్ మెంట్ విభాగాధిపతి మహేష్, రాజ్ కుమార్, రవి ప్రకాష్, శ్రీరామ్, సీతారాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపిఎస్ఎస్‌టిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ కోటబొమ్మాళి మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కె. రాజేశ్వరరావులు తెలిపారు. గౌరవఅధ్యక్షులుగా కె. వేణుగోపాలరావు, అధ్యక్షులుగా సామ సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రమణ, సహాధ్యక్షులుగా ఎం. లోకేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలుగా అరుణ కుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తిరుమలరావు, గౌరవ సలహాదారుగా ఆర్. వేణుగోపాల్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అనంతరం ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ సాంఘిక శాస్త్రంలో సిలబస్ భారాన్ని తగ్గించాలని, ప్రతి పాఠశాలకు ఇద్దరేసి చొప్పున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.

సామరస్యంగా కేసుల పరిష్కారం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : లోక్ అధాలత్ ద్వారా రాజీ పడ దగిన కేసులను సామర్యసంగా పరిష్కరించుకోవచ్చని స్థానిక మండల న్యాయసేవా సంఘం చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి పి. పరేష్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో లోక్ అదాలత్‌ను నిర్వహించారు. పలు కేసుల్లో ఇరు పక్షాల కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి కేసులు పరిష్కరించారు. రాజీ పడ దగ్గ 8క్రిమినల్ కేసులతో పాటు ఒక మనోవర్తి, 13 ప్రీ లిటిగేషన్, 6 సివిల్ తగాయిదాలు, అనధికార నిర్మాణాలపై మున్సిపాలిటీ దాఖలు చేసిన 5 కేసులు, నేరం అంగీకరించబడ్డ 48 కేసులు, 245 ఇతర కేసులు పరిష్కరించడం ద్వారా రూ॥ 15,88,065/-లు జరిమానాల రూపంలో వసూలు అయినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.దేవరాజ్, లోక్ అధాలత్ సభ్యురాలు పి. వరలక్ష్మి, న్యాయవాదులు ఎస్.ఎల్ నారాయణ, ఎన్.రమణయ్య, ఏ. బైరాగి, జే. కామేస్, నాగరాజ్ పాత్రో, ఎస్వీఎస్ రంగారావు, భగవాన్‌దాస్, గిన్ని సీతయ్య, పి. ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ భారతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-యస్. రాయవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం పెనుగొల్లు గ్రామంలో వైసీపీ నాయకులు వెంకటరత్నం(బాబి) ఇంటి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సాగి మధు వర్మ, పుట్టా సుధాకర్, గరగా శ్రీను, శ్రీను రాజు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీమూర్తికి ప్రాధాన్యత ఇచ్చింది రామాయణం

- ప్రవచనకారులు అనుష్టానందస్వామి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : స్త్రీమూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ఇతిహాసం రామాయణమని ప్రవచన కారులు సిద్ధాశ్రయం సరసన్నపేటకు చెందిన అనుష్టానందస్వామి, లైదాంకు చెందిన శ్రీరామయోగి శిష్యురాలు శంకుతలమ్మలు అన్నారు. శనివారం మండలంలోగల గంగరాం గ్రామంలో శ్రీరామ ఆలయంలో నిర్వహించిన సత్సంగ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్సంగ సమావేశానికి వచ్చిన భక్తులకు శ్రీరాముని విష్టితగూర్చి వివరించారు. శ్రీరాముడు గూర్చి వివరిస్తూ రామ శబ్దంలోని "రా" అను వర్ణము నుచ్ఛరించినచో మన శరీరము నుంచి పాపములు బయటకు పోవును, 'మ' కారము ఉచ్ఛరింపనిదో అవి మరల లోనికి ప్రవేశించునన్నారు. అలాగే భక్తి అంటే గొంతు పోయ్యేలా చేసే భజనులు కాదు, నెట్టుకుంటూ ఇతరులను తిట్టుకుంటూ చేసుకొనే దర్శనం కాదు, కడుపు మాడ్చుకొని చేసే ఉపవాసం కాదు, పిండి వంటలు మొత్తం ముందుంచి కోరికలతో యాచించడంకాదు, వారాలు తిథులు నీకు లాభం చేకూరే రోజు వెళ్ళి మొక్కే మొక్కులు కాదు, భక్తి అంటే భగవంతుడికి నిన్నునవ్వు సమర్పించుకోవడం, ఏది జరిగినా నీ మంచికే అనుకొని నీ చుట్టూ ఉన్న సమాజం మంచి కోరడమేనన్నారు. అలాగే సత్సంగ సమావేశానికి హజరైన భక్తులకు అన్నప్రసాధం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, బగాది రామారావు, బలగ క్రిష్టారావు, శ్రీరామస్వాములు, సత్సంగ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : టిడిపి నాయకుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రానికి స్వర్ణయుగం రావాలంటే తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటువేయాలని శ్రీజగన్నాథపురం గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు సాసుమంహతి ఆనందరావు అన్నారు. శుక్రవారం మండలం శ్రీజగన్నాథపురం గ్రామ పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను టిడిపి నాయకులతో కలిసి అందజేశారు. అలాగే ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానూ చేపట్టబోయే పథకాలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒకొక్కరికి ఏడాదికి రూ. 15వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుగ్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా రూ. 20వేలు ఆర్థిక సహాయం తదితర సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కొర్రాయి మల్లేశ్వరరావు, బెండి సింహాచలం తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం చీపుర్లపాడు, హరిశ్చంద్రపురం, తిలారు, సరియాపల్లి తదితర గ్రామాల్లో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

ఆత్మస్థైర్యాన్ని అలవర్చుకోవాలి

హ్యూమన్ రైట్స్‌పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికంగా పలు కళాశాల విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు స్థానిక హ్యూమన్ రైట్స్ సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ దక్కత కృష్ణ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ హ్యూమన్ రైట్స్ పట్ల అవగాహన అవసరం అని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు కుల, మత, ప్రాంతీయ, లింగ వివక్ష లేకుండా పని చేయాలని, ఏదైనా కారణాల వల్ల సామాన్యులకు అన్యాయం జరిగితే హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌ను సంప్రదించాలని కోరారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నేడు శాంతినికేతన్ స్కూల్ జరగనున్న ప్రపంచ హ్యూమన్ రైట్స్ దినోత్సవ కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రబీన్‌కుమార్ పాఢి, ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ నవ్య, హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ సెక్రెటరీ కోట రామారావు, సభ్యులు కే.సి.పూరి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులైన మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : ఆదివాసీ గిరిజనులు

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండలం చిలకలగెడ్డ పంచాయతీ సచివాలయం పరిధిలో పివిటిజి ఆదివాసి గిరిజన గ్రామాలైన మెట్టపాలెం, జిలుగులుపాడు, గ్రామాలకు చెందిన సుమారు 70 కుటుంబాలు పి వి టి జి ఆదివాసి గిరిజనులు, తాటిపూడి జలానిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులైన ఆదివాసి గిరిజనులు సెంటు భూము లేదు.తాటిపూడి జలాశయం జీవనాధారం. గోస్తానది ప్రవహించే కాలువలు చేపల వేట చేసుకుని జీవనాధారం సాగిస్తున్నారు. ఈనెల 6 7.8 గోస్తని ఉదృతంగా ప్రవహించడంతో మా బోట్లు వలలు కోల్పోవడం జరిగిందని వాపోయారు. మేము ఉపయోగించే పరికరాలు దేశ వాలి కర్ర పడవలు, తాటిదోనెలను చేపల పేట సాగిస్తున్నాము. ఒక బోటు విలువ 20 వేల రూపాయలు ఖరీదు చేస్తుందని, మనో ఫిల్మెంట్ వలలో 5.7.8.10, 11 వీళ్ల అచ్చులు ఉపయోగించి చేపల వేట సాగిస్తున్నామన్నారు. ఇవన్నీ కూడా వరద వృత్తికి రిజర్వాయర్లో కొట్టుకుపోయాయి. గతంలో 2014-15 హుధూద్ సర్వం కోల్పోయాము. ప్రైవేటు వ్యాపారస్తుల నుండి అధికు వడ్డీలు అప్పులు తెచ్చుకొని. బోటు వలలు, కొనుగోలు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.

ఈనెల 13 నుంచి మార్గశిర మాస ఉత్సవాలు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 13వ తేదీ నుండి జనవరి 11వ తేదీ వరకు మార్గశిర మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అమ్మవారి దేవస్థానం ఛైర్ పర్సన్ కొల్లి సింహాచలం తెలిపారు. శనివారం ఉదయం దేవస్థానం అన్నధాన భవనం నందు ఏర్పాటు చేసిన విలేఖరు సమావేశంలో కార్యనిర్వాహణాధికారిణి కె.శిరీషతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కొల్లి సింహాచలం మాట్లాడుతూ ఈ నెల 13వ తేది ఉదయం 8.01 గంటలకు విశాఖపట్నం దక్షిణ నియోజక వర్గం శాసన సభ్యులు వాసుపల్లిగణేష్ ఉత్సవాలు ప్రారంభిస్తారని అన్నారు. నెల రోజులు పాటు జరిగే ఈ మహోత్సవాలలో దాదాపు 6 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నెలరోజుల పాటు దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంచినీటి సదుపాయం, వైద్యసదుపాయంతోపాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ సమన్వయంతో భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శిరీష మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం కొత్త రోడ్డు జంక్షన్ వద్ద నుండి క్యూలైన్ ఏర్పాటు చేసామన్నారు. భక్తులకు జగన్నాథ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున సహకారంతో దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వికలాంగులు, చంటి పిల్లల తల్లి కోసం కొత్త రోడ్డు జంక్షన్ వద్ద నుండి ఆటో ఏర్పాటు చేశామని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ లు ఏర్పాటు చేసామని తెలిపారు. అదే విదంగా ప్రతి రోజు ఉదయం 7గంటల నుండి 9గంటల మధ్యలో ప్రముఖుల కోసం దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గాజువాక, సింహాచలం, మధురవాడ ల నుండి భక్తుల కోసం ఉచిత బస్సులను ఏర్పటు చేయడం తెలిపారు. ఈ నెల 31వ తేదిన సాయంత్రం 6గంటల నుండి వేద సభ, అర్చకసదస్సు నిర్వహిస్తామని,అదే విదంగా జనవరి 2వ తేది సాయంత్రం 4.00 గంటలకు నాదస్వర కచేరి జరుగుతుందన్నారు. జనవరి 6వ తేది మధ్యాహ్నం అంభికా బాగ్ రామాలయం నుండి అమ్మవారి ఆలయం వరకు రథయాత్ర అమ్మవారి మాల ధారణ చేసిన భక్తులతో సాగనుందన్నారు. జనవరి 11వ తేది మధ్యాహ్నం శ్రీ జగనాధస్వామి ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4గంటల నుండి 1008 కలశములతో అమ్మవారికిసహస్ర ఘటాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఓ., కె.తిరుమలేశ్వరరావు, దేవస్థానం బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

మండలస్థాయి గణిత క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-మందస : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శనివారం చిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆంధ్రప్రదేశ్ గణిత పోరం ఆధ్వర్యంలో హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన గణిత క్విజ్ పోటీలను ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ప్రతీ ఏడాది చిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక మరియు ఎపిఎంఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో మందస మండలం నుంచి 6,7 తరగతులకు చెందికు జూనియన్ విభాగంలో 40 మంది విద్యార్థులు, 8 నుంచి పదో తరగతికు చెందిన సీనియర్ విభాగంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. సీనియర్ విభాగంలో గెలుపొందిన వారిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు పంపిస్తామని, మండల స్థాయిలో మొదట మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. సీనియర్ విభాగంలో జిల్లా స్థాయి గణిత క్విజ్ పోటీలు ఈ నెల 14న టెక్కలిల్లో నిర్వహిస్తామని, ఆ పోటీల్లో గెలుపొందిన వారిని ఈ నెల 16న శ్రీకాకుళంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు సంబంధించి గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో గణిత వేదిక మందస మండల ప్రతినిధులు గవ్వ భీమారావు, వమరవెల్లి మురళీ, నడుమూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల జి.కామరాజు, డి.క్రిష్ణారావు, సూర్యచంద్ర పండా, సింహాచలపతి, ఎస్.ప్రకాశరావు, వసంతరావు, బి.తిరుపతిరావు, మంజుల, జి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ఆరిపోయే దీపం

- వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ ఆరిపోయే దీపంయని, రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మోసం చేయటానికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారని, టిడిపి నాయకుల మాటలు నమ్మవద్దుయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోగల కోటబొమ్మాళి మేజరు పంచాయతీ మెయిన్‌రోడ్డులో శనివారం అమె గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపరుచు కోవాలని స్పష్టం చేశారు. వీధుల్లో తిరుగుతుంటే ప్రతి గడపలో ఎదురొచ్చి తనకు స్వాగతాలు పలకడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరిస్తుంటే వారి ఆనందానికి హద్దేలేదని, మళ్ళీ ఎన్నికల్లో ఇదే ప్రభుత్వం రావాలంటూ కోరడం అభినందనీయమన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ బేధాల్లేకుండా సంక్షేమాన్ని పారదర్శకంగా అందిస్తున్న కారణంగా ప్రజలు ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీలు దుక్క రామక్రిష్ణ, బోయిన నాగేశ్వరరావు, జిల్లా రైతు భరోసా అద్వైజకి కమిటి సభ్యులు కవిటి రామరాజు, స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, ఉప సర్పంచ్ అనపాన బాలక్రిష్ణ, సచివాలయ కన్వీనర్లు ఇన్‌చార్జీ గడ్డవలస నాగభూషణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపతిరావు రాఘవరావు, దువ్వాడ హైందవి మోహన్, బొడ్డు అప్పన్న, షేక్‌రాజు, బోయిన క్రిష్ణరావు, పొట్నూరు బుజ్జి, ఇర్రి చిరంజీవి, అక్కురాడ సురేష్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల విషయంలో రాజీ పడొద్దు

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం ఐటి క్యాంపస్ లో మౌలిక వసతుల విషయంలో రాజీ పడవద్దని డైరెక్టర్ ప్రొఫెసర్ కె వి జి డి బాలాజీ అన్నారు. ఈ క్యాంపస్ ను శనివారం క్వాలిటీ మానిటరింగ్ కమిటీ సందర్శించింది. ఫుడ్ కెమిస్ట్రీ డివిజన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ (ఐ సి ఎం ఆర్) డిప్యూటీ డైరెక్టర్ జై శ్రీనివాస్, ఆర్జీయూకేటీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి భాను కిరణ్, క్యాంపస్ రామకృష్ణ, చీఫ్ మెస్ కోఆర్డినేటర్లు వి స్వామి బాబు, ఆర్ మల్లీశ్వరి మెస్సును పరిశీలించారు. ఆహారం తయారీకి వినియోగించే పదార్థాలను వారు పరిశీలించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. సమావేశం నిర్వహించి నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ బాబు, డీన్ కొర్ల మోహన కృష్ణ చౌదరి, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ గేదెల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన పెంచుకోవాలని జిల్లా బిజేపి అధ్యక్షుడు బిర్లంగి ఉమామల్లేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోగల కిష్టుపురం పంచాయతీలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు మండల బిజేపి అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు ఆద్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందని, వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడంవల్ల లబ్ధి చేకూరడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ప్రధానమంత్రి జన్ అరోగ్య యోజన కార్డులను, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్‌ను అందజేశారు. అంతకుముందు కేంద్రపథకాలను వివరించే 2024 సంక్షేమ క్యాలండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి టెక్కలి అధ్యక్షుడు అట్టాడ రవిబాబ్జి, రాష్ట్ర అదికార ప్రతి నిధి పూడి తిరుపతిరావు, స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎల్.వి. ప్రతాప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా పశ్చిమ క్రికెట్ లీగ్

విశాలాంధ్ర-మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం పరిధిలో క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని పశ్చిమ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లను నిర్వహించ నున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని మ్యా చ్‌లు నిర్వహించదలిచిన జింక్ గ్రౌండ్., కోరమండల్ గ్రౌండ్, షిప్ యార్డ్ గ్రౌండ్ గోపాలపట్నం గ్రౌండ్ ల ను ఏపీ ప్రభుత్వం సలహాదారు (స్కిల్ డెవలప్మెంట్ & జాబ్స్ ఫేర్స్) మిలీనియం శ్రీధర్ రెడ్డి , క్రికెట్ క్రీడా నిపుణులు, కోచ్‌లతో కలిసి పరిశీలించారు. మైదానంలో పిచ్‌లు పరిస్థితి... ఏవిధమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అన్నదానిపై సమీక్షించారు. క్రీడాకారులతోపాటు మ్యాచ్‌లను వీక్షించేందుకు వచ్చే క్రీడాభిమాను లకు కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, 40వ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను స్థానిక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి చిన్నస్వామి,నాయకులు టి సోమేశ్వరరావు, స్థానిక మండల అధ్యక్షుడు బి మోహన్రావు, జి మదన్ రావు ,జి పద్మ, పి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గోస్తనీలో గల్లంతైన మహిళ కోసం గాలింపు

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండలం బీంపోలు పంచాయతీ లువ్వ గ్రామం వద్ద గోస్తనీ నదిలో గల్లంతైన మహిళ కోసం మూడు రోజుల నుంచి గాలింపు చర్యలు కొనసా గించారు. మూడురోజుల క్రితం నది దాటుతుండగా ముగ్గురు కొట్టుకుపోయారు. గురువారం రెండు మృతదేహాలు లభ్యమైమ్యాయి. మిరియాల కమల ఆచూకీ కోసం కాశీపట్నం, జీలుగులపాడు, తాటిపూడి జలాశయంలో ఎన్డీఆర్ఎఫ్. స్థానిక ఎస్సై కరకా రాము తన సిబ్బందితో బృందాలు జల్లెడ పడుతున్నారు. ఇంతవరకు ఆచూకీ లభ్యం కాలేదు. కుటుంబ సభ్యులు సుమారు 150 మంది నది పరివాహక ప్రాంతం అంతా గాలింపు చర్యలు చేపట్టారు అయినప్పటికీ ఆచూకీ కనబడలేదు. అనంతరం కాశీపట్నం గోస్తానినదివద్ద కుటుంబ సభ్యులకు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాంబాయి ఎంపీడీవో హర్షిత్ స్థానిక ఎస్ఐ కరక రాము ఎస్ డి ఆర్ ఎఫ్. బృందం, ఆర్ఐ శంకర్రావు, ఎంపీటీసీ అశోక్‌లు పాల్గొన్నారు.

ఎయిడ్స్ అంటువ్యాధి కాదు... అంటించుకొనే వ్యాధి

- స్థానిక జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఎయిడ్స్ అంటువ్యాధికాదని, అంటించుకొనే వ్యాధియని, సక్రమమైన జీవనాన్ని సాగిస్తే ఎయిడ్స్ రాదని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు సి. హరిప్రియ అన్నారు. శుక్రవారం జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు అవరణలో అమె న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా అమె ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా న్యాయ సహాయం అందించబడుతుందని అమె తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాధుల సంఘం అధ్యక్షులు దుంపల నరసింహమూర్తి, న్యాయవాధులు సంపతిరావు తిరుపతి, వెలమల అప్పలనాయుడు, పంచిరెడ్డి అర్జునరావు, చింతాడ వెంకటరావు, ఎండ వెంకటరావు, లఖినేని శ్రీనివాసులు, సంపతిరావు శ్రీధర్, ఎక్సైజ్ సిఐ నాగవేణి, స్థానిక ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ, సంతబొమ్మాళి ఎస్ఈ మధుసూదనరావు, కానిస్టేబుల్ బాలకృష్ణ వెంకటరావు, నాగరాజు, అశోక్‌లు పాల్గొన్నారు.